ప్రకాశం జిల్లా                                                                 తేది:17.04.2025

**జిల్లాలోని పోలీసు అధికారులతో నేర సమీక్షా సమావేశం నిర్వహించిన ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీ ఏ. ఆర్ దామోదర్ ఐపీఎస్ గారు**

**పెండింగ్ కేసుల సంఖ్య తగ్గించే దిశగా అన్ని స్థాయిల అధికారులు కృషి చెయ్యాలి: జిల్లా ఎస్పీ గారు.**

**ప్రాపర్టీ నేరాల కట్టడి, నిందితుల గుర్తింపు, రికవరీకు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చెయ్యాలి.**

**మహిళల భద్రతకు ప్రాధాన్యత నిచ్చి వారి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించండి**

**మాదక ద్రవ్యాల అనర్థాలపై విద్యార్థులు, ప్రజల్లో విరివిగా అవగాహన చేయండి**

**ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తూ శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తుల పట్ల చట్ట ప్రకారం చర్యలు:జిల్లా ఎస్పీ గారు**

**కేసులు సులువుగా ఛేధించుటకు సాంకేతికతను అందిపుచ్చుకోవాలని పిలుపు**

ఎఫ్ ఎస్ ఎల్ డైరెక్టర్ ఐజి శ్రీ పాలరాజు గారు జిల్లాలో జరిగిన నేర సమీక్ష సమావేశమును జూమ్ వీడియో కాన్ఫరెన్స్ లో సిసిటిఎన్ఎస్ ద్వారా పర్యవేక్షించారు. నేరాలు చేదించుటకు సాంకేతికతను అందిపుచ్చుకోనేందుకు పలు సూచనలు తెలియజేశారు. సాంకేతికను బాగా ఉపయోగించుకొని ప్రకాశం జిల్లా మంచి పురోగతి సాధించిందని జిల్లా ఎస్పీ గారిని అభినందించారు.

న్యాయం కోసం పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులకు న్యాయం చేయాలని పోలీస్ అధికారులను జిల్లా ఎస్పీ గారు సూచించారు. నెలవారీ నేరసమీక్షాలో భాగంగా జిల్లా పోలీస్ అధికారులతో జిల్లా ఎస్పీ గారు గురువారం మార్కాపురంలోని సౌజన్య కన్వెన్షన్ హాల్ లో నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. పోలీస్ స్టేషన్ వారిగా పెండింగ్ కేసులకు సంబంధించి నేరస్థుల అరెస్టు, దర్యాప్తు, సాక్ష్యాధారాల సేకరణ, చార్జ్‌షీట్‌కు సంబంధించి ప్రస్తుత కేసుల స్థితిగతులపై జిల్లా ఎస్పీ గారు అధికారులను అడిగి తెలుసుకున్నారు.

ముఖ్యంగా స్టేషన్ పరిధిలో నమోదైన గ్రేవ్/నాన్ గ్రేవ్ కేసులు, మహిళలపై నేరాలు, శారీరక నేరాలు, ప్రాపర్టీ నేరాలు, రోడ్డు ప్రమాదాల కేసులకు సంబంధించి సమాచారంతో పాటు, *NBWs,FSL/RFSL* పెండింగ్, *CCTNS MCR*, కేసుల పరిష్కారం కోసం ఏ విధమైన చర్యలు తీసుకోవడం జరిగిందని మొదలైన అంశాలపై పోలీస్ అధికారులతో సమీక్షించి ఎస్పీ గారు పోలీస్ అధికారులకు పలుసూచనలు, సలహాలు చేశారు.

దీర్ఘకాలంగా పెండింగులో ఉన్న కేసులపై ప్రత్యేక దృష్టి సారించి వెంటనే వాటిని పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. పెండింగ్ కేసుల విషయంలో నిరంతర పర్యవేక్షణ ఉంటుందని, కొత్త కేసులతో పాటు చాలా కాలంగా పెండింగ్ కేసులను ఎప్పటికప్పుడు సమీక్షించడం ద్వారా కేసుల సంఖ్య తగ్గించే దిశగా అన్ని స్థాయిల అధికారులు పని చేయాలన్నారు. పెండింగ్ కేసుల పరిష్కారానికి చొరవ చూపించి వాటి సంఖ్యను తగించేలా కృషి చేయాలన్నారు. ఆర్ఎఫ్ఎస్ఎల్, ఎఫ్ఎస్ఎల్ రిపోర్టులను త్వరితగతిన తెప్పించుకుని పరిష్కరించాలని ఆదేశించారు. అలాగే *NBW* వారెంట్స్ పెండింగ్ లేకుండా చూసుకోవాలన్నారు. గ్రామ సందర్శన తప్పనిసరిగా చేయాలని పోలీస్ అధికారులకు జిల్లా ఎస్పీ గారు సూచించారు.

కేసుల దర్యాప్తులో విషయంలో అధికారులు అందుబాటులో టెక్నాలజీతో పాటు, శాస్త్రీయ పద్ధతిను కూడా అనుసరిస్తూ దర్యాప్తు చేపట్టాలని సూచించారు. చెడు నడతకల వారి పట్ల చట్టపరంగా వ్యవహరించడంతో పాటు వారిపై నిరంతరం నిఘా ఉంచాలని, ఎక్కువ నేరాలకు పాల్పడే వారి పై పీడీ యాక్ట్ ప్రతిపాదనలు పంపించాలని, బాలికలు, మహిళల కేసుల్లో అలసత్వం వహించకుండా సత్వరమే చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఆయా పోలీస్ స్టేషన్ పరిధిలో పాఠశాలు/కళాశాలలు ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించాలని, గుడ్ టచ్ బ్యాట్ టచ్ పై విద్యార్థినిలకు అవగాహన కల్పించాలని సూచించారు. స్టేషన్ పరిధిలో నిరంతరం వాహనాలు తనిఖీలు నిర్వహించాలని, ముమ్మరంగా డ్రంక్ అండ్ డ్రైవ్ లు తనిఖీలు చేపట్టాలన్నారు.

ప్రాపర్టీ నేరాల్లో నిందితులను పట్టుకోడానికి మరియు దొంగిలించబడిన సొత్తును రికవరీ చేయుటకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చెయ్యాలని, జైలు రిలీజ్డ్ మానిటరింగ్ ద్వారా పాత నేరస్థులపై నిఘా ఉంచాలని, దొంగతనాలు, దోపిడీల నియంత్రణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని, విజిబుల్ పోలీసింగ్ చేస్తూ, నైట్ బీట్స్ బలోపేతం చేసి తనిఖీలు నిర్వహించాలన్నారు.

నేర నియంత్రణలో బాగంగా ప్రతి పట్టణంలోని కాలనీల్లో, గ్రామాలలో, సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునేలా ప్రజలకు, వ్యాపారులకు అవగాహన కల్పించాలన్నారు. ప్రమాదాల నివారణ కొరకు రోడ్డు

భద్రతపై అవగాహన సమావేశాలు నిర్వహించాలని, గుట్కా, మట్కా, బెట్టింగ్ వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై నిరంతరం నిఘా ఏర్పాటు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. శక్తి కాల్స్ పై వెంటనే స్పందించాలని అధికారులకు సూచించారు.

పోలీస్ అధికారులు, సిబ్బంది క్రమ శిక్షణతో మెదులుతూ అంకితభావంతో విధు లు నిర్వహించాలని, సమర్థవంతమైన సేవల ద్వారా జిల్లా పోలీస్‌శాఖకు మంచి గుర్తింపు తీసుకురావాలని సూచించారు.

ఈ నేర సమీక్ష సమావేశంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) కె.నాగేశ్వరరావు, డిఎస్పీలు శ్రీనివాసరావు, లక్ష్మి నారాయణ, సాయి ఈశ్వర్ యశ్వంత్, నాగరాజు, రమణ కుమార్, SB ఇన్స్పెక్టర్ రాఘవేంద్ర, DCRB సీఐ దేవ ప్రభాకర్, ఐటి కోర్ సీఐ సూర్యనారాయణ, సీఐలు, ఎస్సైలు మరియు తదితరులు పాల్గొన్నారు.













